


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

రిపోర్టర్లు కావాలి.

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 255 | ఏప్రిల్ 3 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




# లాభాల్లో ఉన్నా లేఆఫ్స్

## ఐటీ దిగ్గజాలకు తప్పట్లేదు!

- దిగ్గజ ఐటీ కంపెనీలు పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ఒరాకిల్ లే ఆఫ్స్.. ఓ సునామీలా మీదపడ్డాయి. గూగుల్ , మైక్రోసాఫ్ట్, మెటా , అమెజాన్ వంటి టెక్ దిగ్గజాలు కూడా అదే బాటలో నడుస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే చాలా వరకూ లేఆఫ్స్ ప్రకటించారు.
- అయితే ఈ సంస్థల ప్రస్తుత ఆర్థిక ఫలితాలను గమనిస్తే, అవి బిలియన్ల కొద్దీ డాలర్ల లాభాలను ఆర్జిస్తున్నాయి. అయినప్పటికీ, 2024 ప్రారంభం నుండి ఇప్పటివరకు వేలాది మంది ఉద్యోగులను ఈ కంపెనీలు ఇంటికి పంపించాయి.
- ఏఐ పెట్టుబడులకు నిధుల మళ్లింపు

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02

దీనికి ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ . సాంప్రదాయ ఐటీ సేవల కంటే, ఏఐ రంగంలో పెట్టుబడులు పెడితేనే భవిష్యత్తు ఉంటుందని ఈ కంపెనీలు గట్టిగా నమ్ముతున్నాయి. ఏఐ రేసులో వెనుకబడితే నోకియా లేదా కొడక్ లాగా తమ కంపెనీలు కూడా కనుమరుగవుతాయనే భయం ఈ నిర్ణయాల వెనుక ప్రధానంగా కనిపిస్తోంది. కేవలం 2024 మొదటి మూడు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా సుమారు 200కి పైగా టెక్ కంపెనీలు దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించాయి. గూగుల్ తన అడ్వర్టైజింగ్, సేల్స్ విభాగాల్లో వందలాది మందిని తొలగించి, ఆ నిధులను ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్, చిప్ డెవలప్‌మెంట్ వైపు మళ్లిస్తోంది. మైక్రోసాఫ్ట్ సైతం తన గేమింగ్ , క్లౌడ్ విభాగాల్లో కోతలు విధిస్తూ, ఓపెన్ ఏఐ వంటి భాగస్వామ్యాల్లో బిలియన్ల డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. అంటే, ఇక్కడ సమస్య డబ్బు లేకపోవడం కాదు, ఉన్న డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టాలి అనే ప్రాధాన్యతలు మారడమే.

# నేటి నుంచి ఐదు మండలాల్లో భూభారతి!

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02



తెలంగాణ రాష్ట్రంలోని ఐదు మండలాల్లో గురువారం నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్గల్,సంగారెడ్డి జిల్లా వట్ పల్లి, నారాయణపేట జిల్లా కోస్గి,మండలాల్లో దీన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవె న్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రైతులకు పారదర్శకమైన, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ

# రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

మన దునియా,న్యూఢిల్లీ,ఏప్రిల్ 02

రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్




# చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం..

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు

# నేడు ప్రధాని మోదీతో ఏపీ మంత్రి నారా లోకేశ్ సమావేశం

మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 02

రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. నిన్న రాత్రి ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం 10:30 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించినందుకు ఆయన ప్రధానికి ధన్యవాదాలు



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# నేటి నుంచి ఐదు మండలాల్లో భూభారతి!

(మొదటి పేజీ తరువాయి)

'ఇంటిగ్రేటెడ్ భూ భారతి' పోర్టల్‌ను రూపొందించామని ఆయన తెలిపారు. భూవివాదాల పరిష్కారా నికి ఇది తొలి అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు, చేర్పులు చేసి భవిష్యత్‌లో ముందుకు వెళ్లాలని నిర్ణయించామ న్నారు. కేరళ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాసరెడ్డి బుధవారం పోర్టల్ ప్రారంభానికి సంబంధించి రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను రైతు కోణంలో రూపొందిం చామని, సామాన్య రైతాం గానికి ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూభారతి పోర్టల్ ప్రారంభానికి సంబంధించి జిల్లా కలెక్టర్లు ఈ పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీ–సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా, ఇంటి నుంచే భూ సేవలు పొందే విధంగా పోర్టల్‌ను రూపొందించా మని మంత్రి తెలిపారు.

## చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం..

(మొదటి పేజీ తరువాయి)

దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత..

## రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు.వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాలేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాలేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు..

## నేడు ప్రధాని మోదీతో ఏపీ మంత్రి నారా లోకేశ్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేస్తారు.ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా లోకేశ్ కలవనున్నారు. వీరితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నాయకులతోనూ ఆయన సమావేశమవుతారు. అలాగే, రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కూడా మంత్రి లోకేశ్ భేటీ కానున్నారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లును ఈరోజు రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని లోకేశ్ రాజ్యసభ గ్యాలరీ నుంచి లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించనున్నారు.



# బ్రిక్స్ సదస్సు కోసం సెప్టెంబరులో భారత్‌కు పుతిన్!

మన దునియా,కొలంబో:ఏప్రిల్ 02



కొలంబో : భారత్‌లో సెప్టెంబరులో జరగనున్న బ్రిక్స్ సదస్సులో రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ పాల్గొనే అవకాశం ఉంది. ఈ విషయాన్ని రష్యా విదేశాంగ శాఖ ఉపమంత్రి రుడెంకో ఆండ్రీ యురేవిచ్ బుధవారం కొలంబోలో వెల్లడించారు. బ్రిక్స్ సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం సాధించడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు రష్యా మద్దతు ఇస్తుందని కూడా ఆయన తెలిపారు. 'సెప్టెంబరులో భారత్ ఆతిథ్యం ఇచ్చే బ్రిక్స్ సదస్సులో పాల్గొనాలని మా అధ్యక్షులు పుతిన్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి ఆహ్వానం అందింది. పుతిన్ రాకుండా నిరోధించే ఎలాంటి సమస్యలు మాకు ప్రస్తుతానికి కనిపించడం లేదు' అని రష్యా మంత్రి తెలిపారు. సమావేశం నాటికి ఏం జరుగుతుందో మనం చూడాలని, కానీ.. మేం మాత్రం మోడీ ఆహ్వానాన్ని తీవ్రంగానే పరిగణిస్తున్నామని తెలిపారు. శ్రీలంకకు చెందిన థింక్ ట్యాంక్ 'పాత్‌ఫైండర్ ఫౌండేషన్' నిర్వహించిన ఒక సమావేశం సందర్భంగా రుడెంకో మీడియాతో మాట్లాడారు. శ్రీలంక అనుభవిస్తున్న ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొవడానికి రష్యా తగిన మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. కాగా, రష్యా ఇంధన శాఖ ఉప మంత్రి రోమన్ మార్షవిన్ శ్రీలంకలో పర్యటించిన వారం రోజుల్లోనే రుడెంకో కూడా ఆ దేశంలో పర్యటించడం విశేషం. అలాగే, బ్రిక్స్‌ను విభిన్న విధానాలు, జాతీయ ప్రాధాన్యతలు కలిగిన దేశాలను ఒక చోట చేర్చే సంస్థగా రుడెంకో అభివర్ణించారు. కాగా, మేలో జరిగే బ్రిక్స్ విదేశాంగ మంత్రులు సమావేశానికి, సెప్టెంబరులో జరిగే బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశానికి అన్ని సభ్య దేశాలకు భారత ప్రభుత్వం గత నెలలోనే ఆహ్వానాలు పంపింది.

# మూసీ ప్రక్షాళనలో ప్రజా భాగస్వామ్యం -- రేవంత్ పక్కా ప్లాన్

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02



మూసి ప్రాజెక్టు ప్రక్షాళనలో ప్రజల్ని భాగం చేయాలని తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ఇలా చేయడం వల్ల సామాన్యుల్లో ఇది తమకు సంబంధం లేని ప్రాజెక్టు అనే భావన లేకుండా.. ఉంటుంది. ఏదైనా ప్రజా భాగస్వామ్యంతో చేస్తేనే సక్సెస్ అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో ప్రజల సలహాలు, సూచనలను ఆహ్వానించింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్ ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకోవచ్చని ప్రకటించడం ద్వారా, ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై పారదర్శకతను ప్రదర్శిస్తోంది. సాధారణంగా ఇటువంటి భారీ ప్రాజెక్టులు ప్రభుత్వ నిర్ణయాల మేరకే సాగుతుంటాయి, కానీ ఇక్కడ ప్రజల భాగస్వామ్యాన్ని కోరడం వల్ల ఇది మన ప్రాజెక్టు అనే యాజమాన్య భావన సామాన్యుల్లో ఏర్పడుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఈ ప్రాజెక్టుపై విపక్షాలు చేసిన విమర్శలను, ప్రజల్లో ఉన్న సందేహాలను పటాపంచలు చేయడానికి ప్రజా సంప్రదింపుల ను ఆయుధంగా చేసుకున్నారు. కేవలం ఈమెయిల్స్ స్వీకరించడమే కాకుండా, విలువైన సూచనలు ఇచ్చే వారితో క్యాబినెట్ సబ్–కమిటీ నేరుగా సమావేశమవుతుందని ప్రకటించడం ఈ ప్రక్రియపై నమ్మకాన్ని పెంచుతోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను మరియు ప్రజా ఆకాంక్షలను క్రోడీకరించి తుది రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయనుంది.మూసీ ప్రాజెక్టు ఫేజ్–1 , ఫేజ్–2 కి సంబంధించి కేవలం నది ప్రక్షాళనే కాకుండా, నిర్వాసితుల పునరావాసం, ఉపాధి అవకాశాలు , నదీ తీర అభివృద్ధి నమూనాలపై కూడా ప్రజల నుంచి ఇన్‌పుట్స్ కోరుతున్నారు. ఇది కేవలం పర్యావరణ ప్రాజెక్టుగానే కాకుండా, సామాజిక బాధ్యతతో కూడిన అభివృద్ధిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా నిరుపేదలకు అన్యాయం జరగకుండా, వారి జీవనోపాధిని దెబ్బతీయకుండా ముందుకు సాగాలనే సంకల్పాన్ని ప్రభుత్వం పదే పదే చాటుతోంది.ఏదైనా భారీ మార్పు రావాలంటే అది ప్రజా భాగస్వామ్యం ఉన్నప్పుడే విజయవంతం అవుతుందనేది చారిత్రక సత్యం. సామాన్యుల నుంచి నిపుణుల వరకు అందరినీ ఈ ప్రక్రియలో భాగం చేయడం ద్వారా, భవిష్యత్తులో తలెత్తే అడ్డంకులను ముందే నివారించవచ్చని సీఎం భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చే ఈ మహా యజ్ఞంలో ప్రజల ఆలోచనలకు పెద్దపీట వేయడం ద్వారా, రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పబ్లిక్ సెంటిమెంట్‌ను ప్రాజెక్టుకు అనుకూలంగా మలుచుకోగలిగారని అనుకోవచ్చు.

# లాభాల్లో ఉన్నా లేఆఫ్స్ -- ఐటీ దిగ్గజాలకు తప్పట్లేదు!

(మొదటి పేజీ తరువాయి)



మార్పు కోసం పరుగులు పెడుతున్న ఐటీ ఇండస్ట్రీ

ఐటీ కంపెనీలకు ఇప్పుడు లాభం కంటే వేగం ముఖ్యం. మానవ వనరుల ద్వారా జరిగే పనులను ఏఐ టూల్స్ వేగంగా, తక్కువ ఖర్చుతో చేస్తున్నప్పుడు, అదనపు సిబ్బందిని కొనసాగించడం భారంగా భావిస్తున్నాయి. గతంలో కోవిడ్ సమయంలో అవసరానికి మించి రిక్రూట్ చేసుకున్న సిబ్బందిని ఇప్పుడు రీస్ట్రక్చరింగ్ పేరుతో తొలగిస్తూ ఆ సేవింగ్స్‌ను ఏఐ సర్వర్లు, గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల కొనుగోలుకు ఉపయోగిస్తున్నాయి. ఇది ఒక రకంగా ఉద్యోగుల స్థానంలో యంత్రాలను ప్రతిష్టించే ప్రక్రియగా మారిపోయింది.

అప్ డేట్ అవ్వకపోతే అవుట్ డేట్

లేఆఫ్స్ అనేవి ఐటీ రంగంలో ఒక పరివర్తన దశ కు సంకేతం. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ నుండి ఏఐ ఇంజనీరింగ్ వైపు ప్రపంచం వేగంగా మారుతోంది. కంపెనీలు తమ మనుగడ కోసం పాత నైపుణ్యాలు కలిగిన వారిని తొలగించి, ఏఐ ఆధారిత వ్యవస్థలను నిర్మిస్తున్నాయి. లాభాలు వస్తున్నా ఉద్యోగులను తీసేయడం అనేది క్రూరంగా అనిపించినా, టెక్ ప్రపంచంలో అప్ డేట్ అవ్వకపోతే అవుట్ డేట్ అవుతాం అనే సూత్రాన్ని ఇవి అక్షరాలా అమలు చేస్తున్నాయి. ఈ పరిణామం ఐటీ ఉద్యోగులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుచేస్తోంది.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
ఏప్రిల్ । శుక్రవారం । 3 । 2026


# తరలించేందుకు సిద్ధంగా ఉన్న వెదురు లాట్లు





**మన దునియా. కుక్కునూరు. ఏప్రిల్. 02**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం అమరవరం రేంజ్ పరిధిలోని బర్లమడుగు అటవీ ప్రాంతంలోని వెదురు ప్లాంటేషన్ లో పచ్చి వెదురును సైజులుగా నరికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న వెదురులాట్లు దర్శనమిస్తున్నాయి. బర్లమడుగు అటవీ ప్రాంతంలోని వెదురు ప్లాంటేషన్ నుంచి పచ్చివెదురును కొందరు అక్రమార్కులు అక్రమంగా నరికి తరలించుకుపోతున్నారు. అక్రమ రవాణాను అరికట్టాల్సిన సంబంధిత అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తూ ఉండటంతో లక్షలు విలువైన సంపదను అక్రమార్కులు దోచుకుంటున్నారు. ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయానికి గండి పడటమే కాకుండా బర్ల మడుగు అటవీ ప్రాంతంలో లభించే విలువైన వెదురును బంజరగూడెం, తొండిపాక, ఇబ్రహీంపేట, మిట్టగూడెం, గణపవరం, గుంపెనపల్లి, బోనగిరి, అల్లిగూడెం, పెదరాయి గూడెం, వెంకటాపురం, వేలేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన జామాయిల్ నర్సరీలో మొక్కలు పెట్టేందుకు బెండ్లకు వేదురును సైజులు గా కోసి వాడుతుంటారు. ఫారెస్ట్ అధికారులు అమరవరం రేంజ్ పరిధిలోని ప్రతి ఏటా నిర్వహిస్తున్న వెదురు బహిరంగ వేలంలో కొనుగోలు చేస్తే ఖర్చు ఎక్కువ అవుతుందని,నర్సరీల యజమానులు కలప అక్రమ రవాణాదారుల ద్వారా తమకు కావలసిన వెదురును ట్రాక్టర్ల లోడ్ చేసి అర్ధరాత్రులు తరలిస్తున్నారు. కలప అక్రమ రవాణాదారులు స్థానిక అటవీశాఖ అధికారులతో చేతులు కలిపి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎక్కడికి కావాలి అంటే అక్కడికి వెదురును తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో కూడా అమరవరం గ్రామానికి చెందిన వ్యక్తికి నర్సరీలో వినియోగించుకునేందుకు ఇక్కడ నుండే వెదురును తరలించారు. నర్సరీల్లో మొక్కల బెడ్లుగా పెట్టుకునేందుకు వెదురు ఉపయోగపడుతుండడం తో నర్సరీల వినియోగంలో వెదురుకు మంచిగిరాకీ ఉంది.దీంతో కొంత మంది అక్రమార్కులు దీని అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. దీనికి కొంతమంది అధికారులు సైతం సహకరిస్తున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. బర్లమడుగు అటవీ ప్రాంతంలో వెదురు,జామాయిల్ ప్లాంటేషన్ లోని చెట్లు నరికి అక్రమార్కుడు సొమ్ము చేసుకుంటున్న స్థానిక అధికారులు మాత్రం అదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అమరవరం రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ లో జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ జరిపించి, కాసులు కక్కుర్తి పడి అక్రమార్కులకు సహకరిస్తున్న స్థానిక అధికారులపై శాఖ పురమైన చర్యలు తీసుకోని, అడవులను రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గుడిరేవులో దళితుల భూమిపై కన్నేసిన అధికారి





**వేధింపులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాలు**

**మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్:02.మంచిర్యాల జిల్లా //**

దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలో దళితులకు చెందిన భూమిపై ఓ శాఖ అధికారి కన్నేసినట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. గ్రామానికి చెందిన జంగిలి భీమయ్య తనకు చెందిన సర్వే నంబర్ 40లోని 6 గుంటల భూమిని ఇటీవల అమ్మకానికి పెట్టగా, అదే గ్రామానికి చెందిన ఖాకీ శాఖకు చెందిన ఓ అధికారి ఆ భూమి కొనుగోలును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.భూమి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న వ్యక్తులపై, అలాగే హద్దులు నిర్ణయించే అధికారులపై ఒత్తిడి తీసుకొస్తూ, భీమయ్య కుటుంబానికి ఎవరూ సహకరించవద్దని హెచ్చరిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ దళిత కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నాడని పేర్కొన్నారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలకు చెందిన దళిత సంఘ నాయకులు గుడిరేవు గ్రామంలో ప్రత్యక్షంగా పర్యటించి నిజ నిర్ధారణ చేపట్టారు. సంబంధిత బాధితుడికి తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# చల్లని మంచి నీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన పైడాకుల అశోక్






**అక్బర్ ఫెర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు**

**వేసవి కాలంలో రైతులు రైతు కూలీలు ప్రయాణికులు మరియు గ్రామస్తుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రం ఏర్పాటు**

**చలివేంద్రం ఏర్పాటు చేసిన అక్బర్ ఫెర్టిలైజర్ వారికి ప్రత్యేక అభినందనలు**

**ములుగు జిల్లా ఏప్రిల్ 02 మన దునియా**

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో అక్బర్ ఫెర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు అలాగే చల్వాయి గ్రామస్థులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రయాణికులు అందరూ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని చలివేంద్రం ఏర్పాటు చేసిన అక్బర్ ఫెర్టిలైజర్ వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ గ్రామ అధ్యక్షులు వేల్పుకొండ ప్రకాష్ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి చిక్కుల వెంకటేష్ చలివేంద్రం దాత ఎండి రఫీక్ తోకల అనిల్ రమేష్ దేవి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మేసు పోసమ్మను కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లడం చేతగానితనానికి నిదర్శనం..

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్ )ఏప్రిల్:02.**




ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున మేసు పోసమ్మ . గెలుపొందగా ఈ నెల 4వ తేదీన జరగనున్న మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఒకేచోట ఉన్న సమయంలో నిన్న కొంతమంది దుండగులు కౌన్సిలర్ మేసు పోసమ్మ ని కిడ్నాప్ చేశారని ఖానాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ సిఐ కి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల తీర్పును గౌరవించకుండా ప్రజా ప్రతినిధులను అపహరించడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధిని కిడ్నాప్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని వెంటనే మేసు పోసమ్మ ని సురక్షితంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ నెల 4.వ తేదీన జరిగే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక రోజు ఖానాపూర్ పట్టణాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో అష్ట దిగ్బంధనం చేస్తామని మా పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్‌ను వెంటనే మాకు అప్పగించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోండుగూడెం లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్:02.**




జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ గొశీడుగూడెం లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించను న్నది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్కే అబ్దుల్లా టీఏజీఎస్ జిల్లా కమిటీ సభ్యులు మరియు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండగుర్ల లింగన్న, సిఐటియు నాయకులు అంబటి లక్ష్మణ్ హాజరైనారు. గ్రామంలోని ప్రజలు ఆ గ్రామ సమస్యలు గూర్చి ఒక్కొక్కరు వివరంగా చెప్పినారు. సుమారు 60 సంవత్సరాల క్రితం ఆ గోండుగూడెం నిర్మితమైనదని, అప్పటినుండి వారి ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వలేదని, నిరుపేదలైన వారికి ఇంటి స్థలము లేనందువల్ల ఇంద్రమ్మ ఇల్లు రాలేదని, గూడెంలో ముదుకినీటి కాలువలు సరిగ్గా లేవని తెలిపినారు. గ్రామ సమస్యల పరిష్కారం కొరకు అందరము ఐకమత్యంతో పోరాడి సాధించుకుందామని కామ్రేడ్ కొండగుర్ల లింగన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని, ఎప్పుడు వర్షం, వడగల్లు పడుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరినారు. అట్లనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అధికారులను కోరారు. సమావేశం అనంతరం గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం గ్రామ కమిటీని 12 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది. అధ్యక్ష కార్యదర్శులుగా కామ్రేడ్ పరాచ గిరిజా బాయి, తొడ సం హేమలత ఎన్నికైనారు.

## మృత్యుపాశంగా పొగళ్లపల్లి రహదారి -- పట్టించుకోని అధికారులు

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ,పొగళ్లపల్లి:ఏప్రిల్ 02**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పొగళ్లపల్లి గ్రామానికి వెళ్లే రహదారి ప్రస్తుతం మృత్యుపాశంలా మారింది. నెలల క్రితం రోడ్డు పైన మరమ్మతుల కోసం కంకర పోసి, అలాగే వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం సామాన్యుల ప్రాణాల మీదకు వస్తోంది. కుప్పలు తెప్పలుగా ప్రమాదాలు ఈ మార్గంలో ప్రయాణించే వారు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. కంకర రాళ్లు తేలి ఉండటంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి కింద పడిపోతున్నాయి. రోజుకు కనీసం ఇద్దరు ముగ్గురు వాహనదారులు ఈ దారిలో గాయాలపాలవుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# పార్లమెంటులో అమరావతి బిల్లు ఆమోదం

### ఇది చారిత్రాత్మక మలుపు: సీఎం చంద్రబాబు నాయుడు

**మన దునియా,అమరావతి:ఏప్రిల్ 02**



అమరావతి రాజధాని బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించనున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీ యాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గురువారం ఎన్డీఏ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ ప్రత్యేక ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా, పరిపాలనా పరంగా చర్చనీయాంశంగా మారాయి. అమరావతి రాజధాని అంశం కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న సెంటిమెంట్ అని సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూ,ఈ రోజు రాష్ట్ర చరిత్రలో నిలిచిపో యే రోజు" అని పేర్కొన్నా రు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తక్కువ కాలంలోనే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోద దశకు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా ఉంచారని విమర్శిస్తూ, ఇప్పుడు అమరావతిపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయ డం దురదృష్టకరమన్నారు. అమరావతి పేరు పలకడానికే ఇష్టపడక, వేరే పేర్లతో పిలవడం వెనుక ఉన్న ఉద్దేశ్యాలను కూడా ఆయన ప్రశ్నించారు.అమరావతి అంటే ప్రజల ఆత్మగౌరవం అని పేర్కొన్న సీఎం, మా రాజధాని అమరావతి" అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని పిలుపునిచ్చారు. బిల్లు ఆమోదం పొందిన నేప థ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహించా లని సూచించారు. ప్రతి గ్రామంలో పండుగలా కార్యక్రమాలు జరుపుతూ, కేంద్రానికి ధన్యవాదాలు తెలపాలని కోరారు. ఇదే సమయంలో తాను ఉద్దండరాయునిపాలెం వెళ్లి రాజధాని సంబరాల్లో పాల్గొంటానని తెలిపారు. ఆ ప్రాంతం దేశంలోని వివిధ పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన నీళు ్లు, మట్టితో పవిత్ర స్థలంగా నిలిచిందని గుర్తు చేశారు.

# హైదరాబాద్ చైతన్యపురి పీఎస్ లో ఏసీబీకి చిక్కిన ఏఎస్సై బాలయ్య

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02**



కేసు క్లోజ్ కోసం 15,000 లంచం డిమాండ్.లోక్ అదాలత్ ద్వారా కేసు ముగింపు పేరుతో డబ్బు వసూలు ప్రయత్నం.క్రైమ్ నం. 363/2025 మహిళా వేధింపుల కేసు.బాధితుడు రాంబాబు ఏసీబీకి ఫిర్యాదు.ముందస్తు ట్రాప్ ఏర్పాటు చేసిన ఏసీబీ అధికారులు.కోర్టు ప్రాంగణంలోనే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబాటు. ఏఎస్సై బాలయ్య అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు

# భక్తి,శక్తి,ధైర్యానికి ప్రతీక హనుమంతుడు

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### షాద్ నగర్ పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**మన దునియా,షాద్ నగర్:ఏప్రిల్ 02**



హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని వివేకానంద కాలనీ, శ్రీనివాస కాలనీ మరియు పరిగి రోడ్డులోని గల హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడని,నమ్మకం బలం,ధైర్యానికి ప్రతీకని ఈ పండుగ మనకు భక్తి,వినయం,సేవాభావం నేర్పుతుందని,మనందరం కలిపి జరుపుకునే గొప్ప హిందూ పండుగని అన్నారు.ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్,పిల్లి శారద శేఖర్, మహదేవ్పూర్ సర్పంచ్ అనుషారవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య,వెంకట్రాంరెడ్డి,ఆకుల ప్రదీప్,నాయకులు అల్లాడ శేఖర్,శివ చారి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు..

# ఇరాన్ పునర్నిర్మాణానికి కదలి రండి: మొజ్తాబా ఖమేనీ పిలుపు

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్:ఏప్రిల్ 02**




అమెరికా–ఇజ్రాయెల్ దాడుల కారణంగా దెబ్బతిన మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి ముందుకు రావాలని ఇరాన్ ప్రజలకు ఆ దేశ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ పిలుపునిచ్చారు. ఇరాన్ పునర్నిర్మాణానికి కదలి రండి: మొజ్తాబా ఖమేనీ పిలుపు అమెరికా–ఇజ్రాయెల్ దాడుల కారణంగా దెబ్బతిన మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి ముందుకు రావాలని ఇరాన్ ప్రజలకు ఆ దేశ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ పిలుపునిచ్చారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ అకారణంగా దాడి చేస్తున్నాయని మండిపడ్డారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఓ సందేశం విడుదల చేశారు. అమెరికా–ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ దాడుల వల్ల ఇరాన్ మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణం కూడా తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇరాన్ వాసులందరూ ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. అభివృద్ధిని విస్తరించడంతో పాటు ఇరాన్ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు.మినాబ్ పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసి 186 మందిని హతం చేసిన ఘటనపై కూడా మొజ్తాబా స్పందించారు. మినాబ్ పాఠశాలలో చనిపోయిన వారికి నివాళిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని మొజ్తాబా పిలుపునిచ్చారు. యుద్ధంలో చనిపోయిన అమర వీరులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు..

# అక్రమ బోర్ల తవ్వకాలపై చర్యలు ఉండనట్టే .. వాల్టా చట్టం అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు ఉండవా..





**మన దునియా ప్రతినిధి కుక్కునూరు ఏప్రిల్02**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండల పరిధిలోని బంజరగూడెం,తొండిపాక, ఇబ్రహీంపేట, మిట్టగూడెం, గణపవరం,గుంపేన పల్లి,బోనగిరి, అల్లిగూడెం, పెదరాయిగూడెం, వెంకటాపురం,వేలేరు గ్రామాల్లో విచ్చలవిడిగా బోర్లు తవ్వేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా బోర్లు తవ్వుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో భూగర్భజలాల అడుగంటే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన రిగ్గులతో బోరు డ్రిల్లింగ్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు వ్యక్తులు బంజరాగూడెం,తొండిపాక, ఇబ్రహీం పేట, మిట్టగూడెం, గణపవరం, బోనగిరి, గుంపేనపల్లి, అల్లిగూడెం, పెదరాయిగూడెం, వెంకటాపురం, వేలేరు గ్రామాల్లో జామయిల్, జామ మొక్కల పెరుగుదలకు నీరు అనుకూలంగా ఉండడంతో, కొందరు వ్యక్తులు అటవీ, ప్రభుత్వ భూముల్లో జామాయిల్, జామ క్లోన్ నర్సరీలు ఏర్పాటు చేసి లక్షల్లో వ్యాపారం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలోని నర్సరీలో పెంచుతున్న జామయిల్, జామ మొక్కలు తడిపేందుకు నీటి కోసం ఒక్కో నర్సరీ ఆవరణలో పగలు రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా బోరు బావుల తవ్వకాలు జరుపుతుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇవేవీ తమకు పట్టవు అనే విధంగా కార్యాలయాలకే పరిమితం అవుతూ కాలం వెళ్లదీస్తున్నారు. వాల్టా చట్టం అమలు, భూగర్భజల వనరుల పరిరక్షణకు సంబంధించిన వాల్టా చట్టాన్ని అధికారుల నిర్లక్ష్యంతో అటకెక్కించారు. రెవెన్యూ శాఖ పరిధిలోకి వచ్చే వాల్టా చట్టం అమలుతో తమకేమీ సంబంధం లేదు అనే విధంగా, నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ అధికారులు సర్వత్రా విమర్శల పాలవుతున్నారు. అక్రమార్కులు మరోవైపు రెవెన్యూ అధికారులు తమ జోలికి రారనే ధీమాతో ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడపడితే అక్కడ ఎన్ని అడుగుల లోతులు కావాలంటే అన్ని అడుగుల లోతు అక్రమ బోర్ల తవ్వకాలు జరుపుతున్న తీరు చూస్తుంటే అధికారుల పని తీరు పట్ల ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల బంజరగూడెం, గణపవరం, గుంపెనపల్లి, బోనగిరి గ్రామాల్లో పగలు రాత్రిని తేడా లేకుండా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్క విచ్చలవిడిగా అక్రమ బోర్ల తవ్వకాలు జరుపుతున్న ఏ రెవెన్యూ అధికారి కూడా అక్రమంగా బోర్ల తవ్వకాలపై చర్యలు చేపట్టకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. బంజరగూడెం, తొండిపాక, ఇబ్రహీంపేట,మిట్టగూడెం, గణపవరం, గుంపేనపల్లి,బోనగిరి, అల్లిగూడెం, పెదరాయిగూడెం, వెంకటాపురం,వేలేరు గ్రామాల పరిధిలో సుమారు 5వేల నుంచి 8 వేల వరకు జామయిల్,జామ క్లోన్ నర్సరీలు ఉన్నాయి. ఒక్కో నర్సరీ ఆవరణలో రెండు,మూడు బోర్లు దర్శనమిస్తున్నాయి. గత పది సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో బోరు వెయ్యాలంటే 50 నుంచి 80 అడుగుల లోతునే నీళ్లు పుష్కలంగా పడేవి. పైన పేర్కొన్న గ్రామాల పరిధిలో సుమారు పదివేలకు పైనే బోర్లు వెయ్యడంతో ఆ ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగింటిపోయి ఇప్పుడు సుమారు 350 అడుగులపైనే బోర్ల తవ్వకాలు జరుపుతున్న సరే నీళ్లు పడకపోతే ఆ బోరు వేసిన పరిసరాల్లోనే మరొకచోట అంతకంటే ఎక్కువ లోతుగా బోర్ డ్రిల్ చేస్తూ ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా అక్రమార్కులు బోర్లు తవ్వేస్తున్నారు. బోరుకు బోరుకు మధ్య 100 – 150 మీటర్ల దూరం ఉండాలి. కానీ 20 నుంచి 30 మీటర్ల దూరంలోనే రెండు, మూడు బోరు బావుల తవ్వకాలకు జరిపిన రెవెన్యూ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడలేదు. అక్రమ బోర్ల తవ్వకాలపై అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన సంబంధిత ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచాల్సిన అధికారులే అక్రమార్కులకు చెబుతున్నడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని పలువురు బాహాటంగానే చెబుతున్నారు. విచ్చలవిడి బోరు బావుల తవ్వకాల వల్ల అడుగంటి అడుగంటి పోయి భావితరాలకు నీటి కరువు ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ బోరు బావుల సీజ్ చేయడంతో పాటుగా బోరు బావులు తవ్వుతున్న అక్రమార్కులకు సహకరిస్తూ స్థానిక అధికారులపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మా ఇంట్లో హనుమంతుడు.. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేను.. మెగాస్టార్ చిరంజీవి


**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02**




మెగాస్టార్ చిరంజీవి అంజనీపుత్రుడు హనుమండుతుడికి పరమ భక్తులన్న విషయం తెలిసిందే! గురువారం హనుమాన్ జయంతినీ పురస్కరించుకొని ఓ విషయాన్ని ప్రత్యేక వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. మెగాస్టార్ పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యం గురించి ఆయన వీడియోలో చూపించారు. 'మనకు నిత్యం కనిపించే ప్రత్యక్ష దైవం ఆ సూర్యభగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాలు మీతో పంచుకుంటున్నాను' అని చిరంజీవి ఓ వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.'హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలనుకుని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని పై నుంచి కింది వరకూ స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా. అందరికీ హనుమాన్ జయంతి శు భాకాంక్షలు' అని పేర్కొన్నారు..

# మియాపూర్ : ఫేస్బుక్ పరిచయం ఇద్దరి మధ్య స్నేహానికి దారితీసింది.

**మన దునియా,మియాపూర్: ఏప్రిల్ 02**



ప్రేమగా మారింది,పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నారు. అయితే భర్త అదనపు కట్నం కోసం వేధించడంతో తీవ్ర మనస్తాపానికి గురై పెళ్లి అయిన 50 రోజులకే యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సీఐ పీ.శివప్రసాద్ కథనం ప్రకారం.. బిహార్ కు చెందిన ఇషిక యాదవ్ (26) సాఫ్ట్వేర్ ఇంజినీర్. ఫేస్బుక్లో ఐదేళ్ల క్రితం మధ్యప్రదేశ్ వాసి నీరజ్ బన్సాల్ పరిచయమయ్యాడు. అతను సైతం గచ్చిబౌలిలోని ఓ స్టార్టప్ కంపెనీలో చేస్తున్నాడు. స్నేహం ప్రేమగా మారడంతో పెద్దలను ఒప్పించి గత ఫిబ్రవరి 10న పట్నాలో వివాహం చేసుకున్నారు. మియాపూర్లో అపార్టుమెంట్లో ఉంటున్నారు. బుధవారం ఇంట్లో ఇషిక ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బంగారం, వజ్రాభరణాలు, అదనపు కట్నం కోసం వేధించడంతోనే కుమార్తె ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

**మన దునియా,న్యూఢిల్లీ,ఏప్రిల్ 02**

అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు రుణాలతో కాళేశ్వరం కట్టామని వివరించారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా కాళేశ్వరం నిర్మించామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యలు చేశారు.

గతంలోనే కేసీఆర్ మద్దతు: ఎంపీ సురేశ్

అంతకుముందు ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలబెట్టామన్నారు. ప్రాంతాల వారీగా వేరైనా అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. కనీసం చర్చ లేకుండా 7 మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ తరచూ విమర్శలు చేస్తోందని అన్నారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నట్లు మాట్లాడారని సురేశ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం అంటే ఒక డ్యాం.. ప్రాజెక్ట్ మాత్రమే కాదని ఎంపీ




అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని తెలిపారు. పైసా ఇవ్వకపోయినా కాళేశ్వరం కట్టామన్నారు. అయినా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ రూ.లక్ష కోట్లు పోయాయని మాట్లాడారని చెప్పారు. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని.. తెలంగాణ ప్రజలకు కేంద్ర మంత్రి పాటిల్ క్షమాపణ చెప్పాలని ఎంపీ సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు..

# హెచ్ఐవీ వ్యాప్తి నియంత్రణలో ఏపీ శాక్స్ పనితీరు భేష్

**2025-26లోని 9 నెలల పనితీరులో దేశంలోనే ఫస్ట్-న్యాకో వెల్లడి**

**జైళ్లలో ఉండే ఖైదీలు, నిందితులకు హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:ఏప్రిల్ 02**

హెచ్ఐవీ కేసుల నియంత్రణ, బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ-ఏపీ శాక్స్) ఉత్తమ పనితీరు కనబరిచి, దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబరు (9 నెలలు) వరకు దేశంలోని ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును నాట్కో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) మదింపుచేసి, ఏపీ శాక్స్ తొలి స్థానంలో ఉందని తాజాగా ప్రకటించిందని నేడిక్కడ ఓ ప్రకటన లో తెలిపారు. మొత్తం నిర్దేశించిన 33 ఇండికేటర్లకు కలిపి 141కు 107 (75.9%) స్కోర్ సాధించి రాష్ట్ర శాక్స్ మిగిలిన రాష్ట్రాలను మించి తొలి స్థానానికి ఎగబాకిందన్నారు. 2024-25 లో ఇదే సమయంలో (ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు) రాష్ట్ర ఎయిడ్ నియంత్రణ సంస్థల పనితీరు పరిశీలించినప్పుడు ఏపీ ఏడో స్థానంలో ఉందని వెల్లడించారు. అదేవిధంగా 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే సరికి ఏపీ శాక్స్ 12వ స్థానంలో ఉందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి త్రైమాసిక ర్యాంకింగ్ లో ఏపీ ముందంజలో ఉందని చెప్పారు.

2025-26 నుశీచి దూకుడే

2025-26 నుంచి రాష్ట్రంలో హెచ్ఐవీ కేసుల నియంత్రణ, బాధితులకు వైద్య సేవలు అందించడంలో కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా తీసుకున్న చర్యలవల్ల ఏపీ శాక్స్ పనితీరుకు నాట్కో నుంచి గుర్తింపు మొదలైంది. 2025-26లో తొలి త్రైమాసికం (ఏప్రిల్ నుంచి జూన్)లో ఏపీశాక్స్ రెండో స్థానంలో నిల్చోంది. రెండో (జూన్ నుంచి సెప్టెంబరు) త్రైమాసికంలో మాదిరిగానే మూడో త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు) లోనూ ఏపీ శాక్స్ తొలిస్థానంలో ఉంది. స్థూలంగా తొలి 9 నెలల ర్యాంకింగ్లో ఆంధ్రప్రదేశ్ పేరు తొలిస్థానంలో ఉంది న్యాకో తనకు ఉన్న మార్గదర్శకాల ప్రకారం ప్రతి మంూడంునెలలకోసారి దేశంలోని ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించి, స్కోరుకార్డును క్యుములేటివ్ (అంతకుముందు నెలల పనితీరుతో కలిపి) విధానంలో ప్రకటిస్తోంది ఈ క్రమంలో 2025-26లో ఏపీ శాక్స్ గడిచిన 9 నెలల్లో ఉత్తమ పనితీరు కనబరిచి, మిగిలిన రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.



33కుగాను 25 ఇండికేటర్లలో ఏపీ ముందంజ!

సెంట్రల్, జిల్లా, సబ్-జైళ్లల్లో ఉండే ఖైదీలకు హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలను నిర్వహించడంలో ఏపీ ముందంజలో ఉంది అనాథ ఆశ్రమాలు, ట్రాఫికింగ్కి గురైన మహిళలు, జువైనెల్ హోమ్స్ (బాలల సంరక్షణ గృహాలు)లో ఉండే వారికి కూడా క్రమం తప్పకుండా హెచ్ఐనీ నిర్ధారణ పరీక్షలను ఏపీ శాక్స్ నిర్వహిస్తోంది. వీటి విషయంలో ఏపీ శాక్స్ నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించినట్లు నాట్కో ప్రకటించింది అలాగే హెచ్ఐవీ సోకేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్న హైరిస్కు గ్రూపులతో పనిచేసే 36 స్వచ్ఛంద సేవా సంస్థలతో సమర్థంగా కార్యకలాపాలు నిర్వహింపచేయడంలో, మత్తు ఇంజెక్షన్లను వాడే వారికి చికిత్స అందించేందుకు డి-ఆడిక్షన్ కేంద్రాల నిర్వహణలో, జిల్లాల్లో ఉండే దిశ (పర్యవేక్షణ కేంద్రాలు) పనితీరు ప్రతిపాదికలోనూ ఉత్తమ స్కోరు లబించిందని ఏపీ శాక్స్ ఇంచార్జి ప్రాజెక్టు డైరెక్టర్ రోణింకి గోపాలకృష్ణ తెలిపారు హెచ్ఐవీ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా (76.9% తగ్గుదల) చూడడంలో ఏపీ మరింత ముందంజలో ఉందని చెప్పారు. 2010 నుంచి 2025 మధ్య హెచ్ఐవీ కేసులు వ్యాప్తి చెందకుండా నియంత్రించడంలో జాతీయ స్థాయిలో 48% తగ్గుదల ఉంది. ఇది రాష్ట్రంలో 76.9% వరకు ఉండడం గమనార్హం.

# స్విమ్మింగ్ పూల్ లో తల్లి,కుమార్తెల అనుమానస్పద మృతి





**తీవ్రంగా పరిగణించిన వరంగల్ సిపి**

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 02**

ఐనవోలు మండలం పున్నేలులో తల్లి, ఇద్దరు కుమార్తెలు స్విమ్మింగ్ పూల్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనను సీపీ సన్‌ప్రీత్ సింగ్ తీవ్రంగా పరిగణించారు. ఆయన ఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి కేసు దర్యాప్తు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మరణాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని అధికారులను సిపి ఆదేశించారు.

# ఈ యుద్ధం వల్ల 3సిప్రయోజనమేంటి..

**అమెరికా ప్రజలకు ఇరాన్ అధ్యక్షుడి బహిరంగ లేఖ..**

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్:ఏప్రిల్ 02**




ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం వల్ల ఎవరి ప్రయోజనాలు నెరవేరుతున్నాయో ప్రశ్నించుకోవాలని అమెరికా ప్రజలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సూచించారు. తమపై దాడుల నేపథ్యంలో అమెరికా ప్రజలను ఉద్దేశించి పెజెష్కియాన్ ఓ బహిరంగ లేఖ రాశారు. అమెరికన్లతో గానీ, ఇతర దేశాలతో గాని తమకు శత్రుత్వం లేదన్నారు. వక్రీకరణలు, కల్పిత కథనాల వెల్లువను దాటి చూడాలని విజ్ఞప్తి చేశారు. అమెరికా ప్రజలతో తమకు ఎలాంటి శత్రత్వం లేదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అనేక సార్లు అమెరికా తమను నియంత్రించాలని చూసినప్పటికీ, ఒత్తిళ్లు, ఆంక్షలు ఎదురైనప్పటికీ తాము ఎన్నడూ యుద్ధానికి దిగలేదన్నారు. ప్రస్తుతం తమపై చేస్తున్న దాడులను ధైర్యంగా, దృఢంగా తిప్పికొడుతున్నామన్నారు. 'అమెరికా ఫస్ట్' నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. పరిపాలనలో దానిని పక్కన పెట్టారన్నారు. ఈ యుద్ధం వల్ల అమెరికా ప్రజల ప్రయోజనాలు ఎలా నెరవేరుతున్నాయని ప్రశ్నించారు 'అమాయక పిల్లలపై సామూహిక హత్యాకాండ, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే ఔషధ సౌకర్యాల విధ్వంసం, ఒక దేశాన్ని రాతియుగానికి నెట్టేస్తామని బాంబులు వేయడం.. వీటి వల్ల అమెరికన్లకు కలిగే లాభమేంటి? ప్రపంచ స్థాయిలో అమెరికా ప్రతిష్టను మరింత దెబ్బతీయడం తప్ప మరే ఇతర ప్రయోజనానికైనా ఈ విధ్వంసాలు ఉపయోగపడతాయా?' అని ప్రశ్నించారు. అమెరికా -ఇజ్రాయెల్ దాడుల నుంచి తమను తాము రక్షించుకునే హక్కు ఇరాన్‌కు ఉందన్నారు..

# ఏపీలో సచివాలయ ఉద్యోగుల పనితీరుపై అభిప్రాయ సేకరణ

**మన దునియా,అమరావతి: ఏప్రిల్ 02**



ఏపీలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. వారి పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో క్యూఆర్ కోడ్ విధానం ద్వారా ఈ అభిప్రాయాలు సేకరించనున్నారట. దీనికోసం గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయాలలో క్యూఆర్ కోడ్ ముద్రించిన పోస్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని తెలుస్తోంది. అయితే, ఈ నిర్ణయంపై సచివాలయ ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి అధికారులు తెలుపుతున్నారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న

**వరంగల్, కలెక్టర్ మన దునియా,వరంగల్:ఏప్రిల్ 02**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిబిసిడిఓ పుష్పలత, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జిమ్ సెంటర్ ను సందర్శించిన సీపీ

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 02**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ జిమ్ సెంటర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిమ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వ్యాయమ సామగ్రిని పరిశీలించారు. అలాగే పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకై ఏర్పాటు చేయాల్సిన జిమ్ సామగ్రిపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించారు. పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీతో పాటు ఏసీపీ,ఆర్.ఐలు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ప్రజల వద్దకు ప్రభుత్వం,ప్రజా పాలన ఉద్దేశ్యం

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 02**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు హాజరైన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి తమ సమస్యలు విని పరిష్కారం చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 02**

వరంగల్ జిల్లా వరంగల్ మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ దేశాయిపేట్ ప్రభుత్వ సముదాయం వద్ద గురువారం నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక సభకు హాజరైన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి తమ సమస్యలు విని పరిష్కారం చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులను కలుసుకున్నారు. పాలనలో జరుగుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా విడిపించడం ఉచిత విద్యుత్ ఉచిత బస్సు ప్రయాణం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఇంకా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువచ్చి ప్రజాపాలన సాగించేందుకు అనునిత్యం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేటర్ లు కావటి కవిత యాదవ్, బసవరాజు కుమారస్వామి, సయ్యద్ వసీం అక్రమ్, వనపర్తి శ్రీనివాస్, కరుణాకర్, జూలూరు శ్రీధర్ గౌడ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు?

**మన దునియా,హనుమకొండ:ఏప్రిల్ 02**




హనుమకొండ వడ్డేపల్లి ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అందిన సమాచారాన్ని ఆధారంగా తీసుకుని అధికారులు కార్యాలయానికి చేరుకుని సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. తనిఖీల సమయంలో కార్యాలయంలోని పత్రాలు, రిజిస్ట్రేషన్ ఫైళ్లు, ఇతర రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారని సమాచారం. అధికారిక వర్గాల ప్రకారం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుమానాస్పద వ్యవహారాలపై విచారణ జరుపుతున్నట్టు తెలిసింది. అయితే, ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు, నగదు స్వాధీనం లేదా ఎవరైనా అదుపులోకి తీసుకున్నారా అన్న విషయాలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ ఘటనతో హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంత కలకలం నెలకొంది.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02**

రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలకు వేసవి సెలవుల షెడ్యూల్ ప్రకటించింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు మొత్తం 48 రోజులపాటు సెలవులు అమల్లో ఉంటాయని విద్యాశాఖ వెల్లడించింది. ఈ నిబంధనలు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నింటికీ వర్తిస్తాయని అధికారులు తెలిపారు.



# వరంగల్ కృష్ణ కాలనీలో టాస్క్ ఫోర్స్ దాడులు -- 19 గ్యాస్ సిలిండర్లు సీజ్

**గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగం**

**రూ. 47,500 విలువైన సిలిండర్ల స్వాధీనం**

**మన దునియా,వరంగల్ : ఏప్రిల్ 02**



వరంగల్ నగరంలోని కృష్ణ కాలనీలో టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో లహరి ఫుడ్ క్యాటరింగ్ యజమాని సంతోష్ కుమార్ నివాసంలో దాడులు చేపట్టారు. ఈ తనిఖీలలో మొత్తం రూ. 47,500 విలువైన 19 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ సిఐలు జి. బాబూలాల్, కే. సుధాకర్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఘటనపై తదుపరి చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ప్రగతి పథం- సకలజన హితం. మన ప్రజా ప్రభుత్వం








## 99 రోజుల ప్రజాప్రాణాలిక మంగపేట లో గ్రామ పంచాయతీలో గ్రామ సభ

**మంగపేట ఏప్రిల్ 02: మన దునియా న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు గ్రామ పంచాయతీలో కార్యదర్శి గగ్గురి ప్రవీణ్ ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ శ్రీధర్ హాజరై మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామాలలో ఉండబడిన సమస్యలు తీర్చడానికే మన తెలంగాణ ప్రభుత్వం పెట్టింది. ప్రభుత్వం 99 రోజుల ప్రజా ప్రణాళికను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టంగా అమలు చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపడుతుంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధ నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేరడంతో రాష్ట్ర ప్రజలలో అందరూ వెల్లివిరుస్తుంది గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు తీర్చాడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ 99 రోజుల ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ప్రజలు మాట్లాడిన మాటలు మిషన్ భగీరథ త్రాగు నీళ్లు ఎ వాడకు రావడం లేదు, పోదుమూరు బీసీ వాడాలలో రోడ్లు లేవు, ఎస్సి వాడలల్లో సైడ్ డ్రైనేజీ లేవు, నిరుపేద ప్రజకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు, మాస్కపెల్లి వరలక్ష్మి కండ్లు కనపడకుండా ఉంటుంది గత పది సంవత్సరాలనుండి ఈ వికలాంగురాలుకు అన్ని ఆఫీసుల చుట్టూ తిరిగింది సర్టిఫికెట్స్ ఉన్నవి కానీ పెన్షన్ రావడం లేదు ఈ రోజు కూడా 99 రోజుల ప్రణాళికలో అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే తీరుస్తామని వచ్చిన అధికారులు అందరూ మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కరెంటు డిపార్ట్మెంట్ వారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు హెల్త్ సెంటర్ డిపార్ట్మెంట్ వారు స్కూల్ డిపార్ట్మెంట్ వారు హాజరయ్యారు మంగపేట మండల గ్రామ ప్రజలు పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# పెట్టుబడుల పేరిట 30 కోట్ల రూపాయలు మోసం చేసిన ముగ్గురు ని అరెస్ట్ చేసిన నాగోల్ పోలీసులు

**మన దునియా,నాగోల్:ఏప్రిల్ 02**

నెలకు అధిక వడ్డీ ఆశ చూపిస్తూ పెట్టుబడిదారులను వలలో వేసి కోట్ల రూపాయలు కాజేసిన మోసగాళ్లను నాగోల్ పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. సుమారు 290 మంది నుంచి 30 కోట్ల రూపాయల వరకు వసూలు చేసి మోసానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ ఆర్థిక మోసానికి పాల్పడిన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జాన్ తెలిపిన వివరాల ప్రకారం, బండ్లగూడ ఆనంద్ నగర్‌కు చెందిన కిచ్చ వీరభద్రరావు (51) తన భార్య రాజ్యలక్ష్మి, సహాయకుడు వెంకట దుర్గాప్రసాద్‌తో కలిసి నాగోల్ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, రోడ్ నెంబర్ 13లో 2024 జూన్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని "వీరభద్ర ట్రేడింగ్" పేరుతో కార్యాలయం ప్రారంభించారు. ఈ సంస్థలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన వారికి నెలకు రూ.10 వేల చొప్పున వడ్డీ చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ క్రమంలో సుమారు 290 మంది వినియోగదారులు 30 కోట్ల రూపాయలు వరకు పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు.



మొదట్లో కొంతమందికి వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కల్పించిన నిందితులు, 2025 మే నెలలో గుర్గాంలో వీరభద్రరావుపై సైబర్ క్రైమ్ కేసు నమోదు కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. అప్పుల భారంతో రూ. 30 కోట్లలో రూ.15 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించి, మిగతా రూ.15 కోట్ల చెల్లింపులను నిలిపివేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.. అధిక లాభాల ఆశకు లోనవకుండా పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

# ఇంధన ధరల భారంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 02**

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో ప్రశ్నించారు. మార్కెట్ ఆధారిత ధరల విధానంతో రైతులపై అదనపు భారం పడుతోందని, సాగు ఖర్చులు పెరిగి రైతుల ఆదాయాలు దెబ్బతింటున్నాయన్నారు.వ్యవసాయ రంగానికి ప్రత్యక్ష ఉపశమనం కల్పించే విధంగా ప్రత్యేక ధరలు లేదా సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వరంగల్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కేంద్రం తీసుకుంటున్న చర్యలు రైతులకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. పంటల రవాణా ఖర్చులు, ఎరువులు, యంత్రాల వినియోగం ఇంధనంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో ధరల పెరుగుదల రైతులను ఆర్థికంగా కుంగదీస్తోందని అన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ ఇంధన ధరలు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయని, అవసరమైతే కేంద్రం పన్ను తగ్గింపుల ద్వారా జోక్యం చేసుకుంటుందని తెలిపారు. గతంలో ఎక్సైజ్ సుంకాలను తగ్గించడం, ఇటీవల అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదల నేపథ్యంలో రూ.10 చొప్పున సుంకం తగ్గించడం వంటి చర్యలు తీసుకున్నామని చెప్పారు.అయితే, ఈ చర్యలు సాధారణ వినియోగదారులకు మాత్రమే పరిమితమై రైతులకు ప్రత్యేక ఉపశమనం కల్పించలేదన్నారు. వరంగల్ జిల్లాలో ఇంధన ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ, రైతులపై వాస్తవ భారంలో పెద్ద మార్పు లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



# ఏటూరునాగారం గ్రామ సభలో అధికారులపై సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఆగ్రహం ప్రోటోకాల్ ఉల్లంఘనపై రెవెన్యూ శాఖకు హెచ్చరిక





**ఏటూరునాగారం ఏప్రిల్ 2: మన దునియా న్యూస్**

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత అధ్యక్షతన నేడు నిర్వహించిన గ్రామ సభలో ప్రజా సమస్యలపై వాడివేడి చర్చ జరిగింది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైన ఈ సభలో, అధికారుల పనితీరు ప్రోటోకాల్ ఉల్లంఘనలపై సర్పంచ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామ సభలోని చర్చించిన ముఖ్యాంశాలు కళ్యాణ లక్ష్మి ప్రోటోకాల్ ఉల్లంఘన: అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసే క్రమంలో స్థానిక సర్పంచ్‌కు గానీ, గ్రామ పంచాయతీకి గానీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించడంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మేము ఇక్కడ అందుబాటులో ఉన్నప్పటికీ, మాకు తెలియకుండా చెక్కులు ఎలా పంపిణీ చేస్తారు స్థానిక సంస్థలను గౌరవించరా అని రెవెన్యూ అధికారులను నిలదీశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.రైతు సమస్యలు యాసంగి పంట నష్టపరిహారం: గత యాసంగి సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందకపోవడంపై సభలో నిరసన వ్యక్తమైంది. రైతులకు తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వడ్ల బోనస్ సకాలంలో చెల్లించాలని వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు. విద్యాశాఖ పాఠశాలల దుస్థితి: ప్రభుత్వ పాఠశాలల్లో బాత్రూంల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంపై సర్పంచ్ విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని, వంటల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మిషన్ భగీరథ & విద్యుత్: తాగునీటి పైపులైన్ల లీకేజీలు, సరఫరాలో అంతరాయం మరియు విద్యుత్ లో-వోల్టేజీ సమస్యలపై సంబంధిత అధికారులను నిలదీశారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.అంగన్‌వాడీ & ఆరోగ్య శాఖ: అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును సమీక్షించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆరోగ్య శాఖను ఆదేశించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే క్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకోవాలి. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ పాటించకపోవడం విచారకరం. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారుల తీరును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఏటూరునాగారం అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పెన్షన్ ఫైల్ ముందుకు పంపేందుకు రూ.13 వేల లంచం..!

**ఉస్మానియా యూనివర్సిటీ జూనియర్ అసిస్టెంట్ అరెస్ట్.**

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 02**

హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లో మరో లంచం వ్యవహారం బయటపడింది. పే-బిల్ సెక్షన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.రమేష్ (48) ఫిర్యాదుదారుడి నుండి రూ.13,000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అధికారుల సమాచారం ప్రకారం, ఫిర్యాదుదారుని తల్లికి సంబంధించిన పెన్షన్ బెనిఫిట్ ఫైల్‌ను ఇప్పటికే ప్రాసెస్ చేసి ఉన్నతాధికారులకు పంపినందుకు ప్రతిఫలంగా మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఫైల్‌ను తదుపరి చర్యల కోసం ముందుకు పంపేందుకు అధికారిక మేలు చేస్తానని చెప్పి రమేష్ ఈ లంచాన్ని డిమాండ్ చేసినట్లు వెల్లడైంది.ఈ లంచం మొత్తాన్ని అదే సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అరవింద్ తరఫున కూడా వసూలు చేసినట్లు విచారణలో బయటపడింది. ఫిర్యాదుదారుడి సమాచారంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రమేష్ లంచం స్వీకరిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి చర్యలపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.



## వరంగల్‌లో గ్యాస్ సిలిండర్ దొంగలు..

**ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని వినాయక కాలనీలో ఘటన**

**సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 02**



వరంగల్ నగరంలో గ్యాస్ సిలిండర్ దొంగతనం ఘటన చోటుచేసుకుంది. ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని వినాయక కాలనీలో ఓ ఇంటి వద్ద ఉంచిన గ్యాస్ సిలిండర్‌ను గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి అపహరించిన ఘటన కలకలం రేపుతోంది.ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో పోలీసులు వాటిని పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని గుర్తించి పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

## నేటి నుంచి ఐదు మండలాల్లో భూభారతి!


**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02**



తెలంగాణ రాష్ట్రంలోని ఐదు మండలాల్లో గురు వారం నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్గల్,సంగారెడ్డి జిల్లా వట్ పల్లి, నారాయణపేట జిల్లా కోస్గి,మండలాల్లో దీన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవె న్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రైతులకు పారదర్శకమైన, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ 'ఇంటిగ్రేటెడ్ భూ భారతి' పోర్టల్‌ను రూపొందించామని ఆయన తెలిపారు. భూవివాదాల పరిష్కారా నికి ఇది తొలి అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు, చేర్పులు చేసి భవిష్యత్‌లో ముందుకు వెళ్లాలని నిర్ణయించామ న్నారు. కేరళ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాసరెడ్డి బుధవారం పోర్టల్ ప్రారంభానికి సంబంధించి రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను రైతు కోణంలో రూపొందిం చామని, సామాన్య రైతాం గానికి ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూభారతి పోర్టల్ ప్రారంభానికి సంబంధించి జిల్లా కలెక్టర్లు ఈ పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీ-సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా, ఇంటి నుంచే భూ సేవలు పొందే విధంగా పోర్టల్‌ను రూపొందించా మని మంత్రి తెలిపారు.

## విద్యుత్ షాక్ మృతులకు ఎక్స్‌గ్రేషియా పెంపు


**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02**



విద్యుత్ షాక్ మృతులకు ఎక్స్‌గ్రేషియా పెంపు తెలంగాణ : కరెంట్ షాక్ కారణంగా రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 5 లక్షల నుండి రూ. 8 లక్షలకు పెంచుతూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్‌గ్రేషియా అందించాలని ఆయా డిస్కంలను ఆదేశించింది. ఘటన జరిగిన 2 నెలల్లోపే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని బాధిత కుటుంబాలకు అందించాలని చెప్పింది. రాష్ట్రంలో 20 లక్షల సన్న, చిన్నకారు, కౌలు రైతుల కుటుంబాలు, 29లక్షలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

## భారీగా పెరిగిన మీ సేవా చార్జీలు ప్రజలపై అదనపు భారం..!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 02**


Government of Telangana
OFFICE OF THE COMMISSIONER ESD (MeeSeva) :: ITE & C Department

తెలంగాణ రాష్ట్రంలో మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలకు సంబంధించిన చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచింది. ఈ మేరకు సంబంధిత అధికారులకు ప్రభుత్వం కొత్త ఆదేశాలు జారీ చేసింది. పెరిగిన చార్జీలు వెంటనే అమల్లోకి వచ్చినట్లు సమాచారం.కొత్త నిర్ణయం ప్రకారం, ఏ కేటగిరీ సర్వీసులకు రూ.62, బీ కేటగిరీ సర్వీసులకు రూ.80 చొప్పున సేవా రుసుములు వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మినిమం చార్జీలు రూ.35 మాత్రమే ఉండగా, ఇప్పుడు దానిని రూ.62కు పెంచడం గమనార్హం. ఈ పెంపుతో సాధారణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడనుంది.ప్రభుత్వ సేవలు పొందేందుకు మీ సేవా కేంద్రాలపై ఆధారపడే ప్రజలు ఈ నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆదాయ ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు వంటి ముఖ్యమైన సేవలకు చార్జీలు పెరగడం వల్ల పేద మరియు మధ్యతరగతి వర్గాలపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, సేవల నిర్వహణ ఖర్చులు పెరగడం, సాంకేతిక సదుపాయాల అభివృద్ధి వంటి కారణాల వల్లే చార్జీలను సవరించినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## మీసేవ సర్వీసులకు తాత్కాలిక అంతరాయం.

**సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఏప్రిల్ 3 రాత్రి 10 గంటల నుంచి ఏప్రిల్ 5 ఉదయం 8 గంటల వరకు సేవల నిలుపుదల.**

**వినియోగదారులు గమనించగలరు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మన దునియా,ములుగు జిల్లా:ఏప్రిల్ 02**



సర్వర్ నిర్వహణ పనుల నేపద్యం లో మీసేవ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏప్రిల్ 3 రాత్రి 10 గంటల నుంచి ఏప్రిల్ 5 ఉదయం 8 గంటల వరకు నిర్వహణ పనులు కొనసాగనున్నట్లు తెలిపారు. సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రత వ్యవస్థల సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో సంబంధిత విభాగాలకు చెందిన ఆన్లైన్ సేవలు డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా పనిచేయవని, జిల్లా ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని సూచించారు.నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించడంలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంతమైన అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ నిర్వహణ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో వెల్లడించారు.

## కోట్ల మంది సంతోషించే తరుణం...

**అమరావతికి చట్టబద్ధతపై టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నాగు హర్షం..**

**మన దునియా కుక్కునూరు,ఏప్రిల్ 02**



అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు కేంద్రం ఉభయసభలలో ఆమోదం తెలపడంపై తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మొలిశెట్టి. నాగేశ్వరరావు( నాగు) హర్షం వ్యక్తం చేశారు. ఇది ఏపీ చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఐదు కోట్ల మంది ప్రజలు సంతోషించే శుభ సందర్భమని తెలిపారు. అమరావతి రైతుల త్యాగం, శాంతియుత పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో అమరావతి దేదీప్యమానంగా వెలగబోతుందన్నారు. ఈ బిల్లు ఆమోదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , విద్యాశాఖామంత్రి లోకేష్ చేసిన కృషికి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై ప్రధాని నరేంద్ర మోదీ చూపిస్తున్న ప్రేమాభిమానాలకు నాగు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిల్లుకు మద్దతు పలికిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పిచ్చుక రాజు,బీజేపీ లక్ష్మణ చార్యులు, జనసేన అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ,టీడీపీ సీనియర్ నాయకులు విలసాగరపు రాంబాబు, నరేంద్ర రాజు, రుద్ర రమణ రాజు, వలెటి వెంకటేశ్వరావు, ములిశెట్టి నరేష్, ప్రజలు పాల్గొన్నారు

## తాత అంత్యక్రియలకు వెళ్తున్న మనవడు గుండెపోటుకు గురై మృతి

**మన దునియా,జన్నారం మండలం ఏప్రిల్ 02**



వరుసకుతాతఅంత్యక్రియలకు వెళు_న్న మనమడు గుండెపోటుకు గురై మృతి చెందిన విషాదకర సంఘటన ఇది.మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్ గాంధీనగర్ కు చెందిన సంకపాగ దేవన్న (35) గురువారం ఉదయం గుండె పోటుకు గురై ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడు స్థానిక ఓ మెడికల్ స్టోర్ లో పనిచేస్తున్నారు. స్థానిక టెలిఫోన్ డిపార్ట్మెంట్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగి సంకపాగ నర్సింగ్ రెండు కుమారుడు దేవన్న కుటుంబ సభ్యులతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలోని తాంసి మండలం కప్పర్ల గ్రామానికి అమ్మ చిన్న నాన్న డి.చిన్నరాజన్న చనిపోగా అంత్యక్రియలకు ఉదయం బస్సులో బయలుదేరారు.కప్పర్లలో చనిపోయిన చిన్న రాజన్న వరుసకు దేవన్నకు తాత అవుతాడు. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ చేరుకోగానే దేవన్నకు చాతిలో నొప్పి వస్తుందని చెప్పగానే అక్కడే బస్సు దిగారు. వెంటనే అక్కడి నుంచి వేరే బస్సులో తిరిగి పొనకల్ కు వచ్చి ఆ తర్వాత ఓ వాహనంలో లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా దేవన్న మార్గమధ్యలో మృతి చెందాడు.మృతునికి భార్య వసంత ఉంది.ఇంకా పిల్లలు కలగలేదు. మృతుని అంత్యక్రియలు పొనకల్ లో నిర్వహించారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# క్రీడా ప్రాంగణం కోసం దరఖాస్తు ఇస్తున్న యూత్ నరెడ్ల అభిలాష్, వనపర్తి వెంకటేష్








**మన దునియా, వాజేడు మార్చి 02**

చంద్రుపట్ల గ్రామంలో 99 డేస్ ప్రభుత్వ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో చంద్రుపట్ల గ్రామ ప్రజలు మరియు సర్పంచ్ అనుముల సంధ్యారాణి ఉప సర్పంచ్ జైని ప్రసన్న గ్రామపంచాయతీ సెక్రెటరీ శృతి వార్డ్ మెంబర్స్ తో పాల్గొన్నారు చందుపట్ల గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణం లేదు కాబట్టి యూత్ అంతా క్రీడమైదానం కావాలని కోరుతున్నారు దానికి స్పందించిన సర్పంచ్ సెక్రెటరీ వార్డు మెంబర్స్ అందరూ ఎమ్మార్వో గారికి తెలియజేసి క్రీడా మైదానం సూయించే విధంగా పనిచేస్తామని గ్రామ సభలో చెప్పినారు గ్రామ సభలో పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఆశా వర్కర్ మలేరియా వర్క్ వివో మిషన్ భగీరథ స్టాప్ అందరు పాల్గొనడం జరిగినది మరియు కరెంట్ డిపార్ట్మెంట్ గ్రామపంచాయతీ వర్కర్స్ దీనిలో భాగంగా అందరు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



ప్రజాపాలన -ప్రజల కోసం: పెన్ పహాడ్ మండలంలోని దూపహాడు గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా గురువారం గ్రామసభ గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నన్నపంగా కమలమ్మ , ఉప సర్పంచ్ ఆర్తి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్, విద్యుత్ శాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇటుకల నగేష్, ఏఎన్ఎం నజీమా బేగం, ఆశ వర్కర్ శారద,వార్డు నెంబర్లు, సంఘ బంధాల విబికే దూత శ్రీనివాసరావు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్ మాట్లాడుతూ వ్యవసాయంలో సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలను ఏ విధంగా తీసుకోవాలో వివరించారు. పామాయిల్ తోటలను నాటుకోవడం వలన అధిక లాభాలు పొందవచ్చు అని రైతులకు సూచించారు. సర్పంచ్ నన్నెపంగా కమలమ్మ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని గ్రామంలో మౌలిక వసతులు రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ , త్రాగునీరు మొదలగు విషయాలను గురించి మాట్లాడారు. విలేజ్ బుక్ కీపర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ బంధం లోన్ తీసుకొని వాటిని వినియోగించుకోవాల్సిందిగా సంఘ బంధాల సభ్యులకు తెలియజేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జాకు గురైనట్లు అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు దాన్ని హద్దులను సూచించాల్సిందిగా వారిని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇటుకల నాగేష్ మాట్లాడుతూ స్కూల్లో ప్రహరీ గోడ నిర్మాణం చేయాల్సిందిగా సర్పంచ్ కి సూచించారు. స్కూల్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని గ్రామ సిబ్బందిని కోరారు. స్కూలు గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయని అధికారులకు తెలిపారు. గ్రామంలో రోడ్లపై పశువులను కట్టేస్తున్నారని వాటిని రోడ్లపై కట్టేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సకాలంలో అందించాలని అధికారులను కోరారు. గ్యాస్ సబ్సిడీ పడని వారు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియజేయమని గ్రామ సభలో గ్రామ కార్యదర్శి తెలిపారు. ఉపాధి హామీ పనులలో ఐరిష్ అటెండెన్స్ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. దానిని రద్దు చేయాలని అధికారులకు తెలియజేశారు. భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. ఆశ వర్కర్ శారద మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ పేర్లను రిజిస్టర్లో నమోదు చేసుకొని ప్రతి నెల హాస్పిటల్ లో చెకింగ్ చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com